1st Happy Work Anniversary. Year


షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 323 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 20 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 323 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 20 November 2025 PAGES : 8 PRICE : 3/-

## అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు...



### రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అయిన నిధులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 19)

ఆంధ్రప్రదేశ్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా -మిగతా 2లో

## సీఎం చంద్రబాబు తిరుగులేని శక్తి ఆనంద్ మహీంద్రా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 19)

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశంసిస్తూ ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'ఎక్స్'లో పోస్టు చేశారు." సీఎం చంద్రబాబు తిరుగులేని శక్తి అని కొనియాడారు. అభివృద్ధి పట్ల ఆయనకు అచంచలమైన అంకితభావం ఉందన్నారు."నూతన విధానాలుండాలని చంద్రబాబు తపిస్తుంటారు. ప్రతి ఒక్కరి ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తారు" అని పేర్కొన్నారు.

## బిహార్ ఎన్డీయే శాసనసభాపక్షనేతగా నీతీశ్ కుమార్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 19)

బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తదుపరి ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ఖరారయ్యారు. ఈ మేరకు ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు.. తమ కూటమి నేతగా నీతీశ్‌ను ఎన్నుకున్నారు. మరికొద్ది సేపట్లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని లేఖ ఇవ్వనున్నట్లు తెలిసింది. మరోవైపు గురువారం పదోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నీతీశ్ ప్రమాణం చేసే అవకాశం కనిపిస్తోంది.

# పుట్టపర్తి పవిత్ర భూమి.. ఇక్కడ ఏదో మహత్తు ఉంది







## పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

(షణ్ముఖ వెలుగు,పుట్టపర్తి,నవంబర్ 19)

**పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం ఈ ఉత్సవాలకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ముందుగా పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న ఆయనక ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. అనంతరం మోదీ సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.**



సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. "విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయి. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. -మిగతా 2లో

## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం.. చెవిరెడ్డి ఆస్తుల జప్తునకు ఆదేశాలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 19)

వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ స్కామ్‌లో నిందితుల ఆస్తుల జప్తు ప్రక్రియ కొనసాగుతోంది. ఈక్రమంలో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ ఆస్తుల జప్తునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలిచ్చింది. కేవీఎస్ ఇన్‌ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డి కుటుంబం అక్రమంగా, కమీషన్ల ద్వారా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ గుర్తించింది. రూ.54.87 కోట్లను నల్లధనంగా మార్చినట్లు తేల్చింది. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు ఆస్తుల జప్తునకు ఆదేశించింది. అధికారం అండతో మోసపూరిత భూ లావాదేవీలు భారీగా చేసినట్లు సిట్ నిర్ధరించింది. అవినీతి నిరోధక, -మిగతా 2లో

## జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం: జనసేన

### గ్రేటర్ ఎన్నికలపై జనసేన ఫోకస్

### పోటీకి సిద్ధమన్న గ్రేటర్ హైదరాబాద్ జనసేన అధ్యక్షుడు రాజలింగం

### కూకట్‌పల్లిలో పార్టీ నేతలతో కీలక సమావేశం




(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 19)

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కేపీహెచ్‌బీలో నిర్వహించిన సమావేశంలో -మిగతా 2లో

## పేదలకు ప్రేమతో సాయం చేయాలన్న బాబా మాటలే నాకు స్ఫూర్తి: నారా లోకేశ్

### సత్యసాయి మార్గాన్ని అందరూ ఆచరించాలని మంత్రి పిలుపు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 19)

పేదలకు ప్రేమతో సహాయం అందించాలన్న బాబా మాటలే తనకు స్ఫూర్తి అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో మంత్రి మాట్లాడుతూ.. సత్యసాయి సంస్థలు విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా యువ హృదయాల జీవిత లక్ష్యాన్ని సాకారం చేస్తున్నాయని -మిగతా 2లో

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత... బంగ్లాదేశ్ కీలక నిర్ణయం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 19)

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాలని భావిస్తోంది. మానవత్వం మరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో షేక్ హసీనాకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.గత సంవత్సరం దేశం విడిచిన షేక్ హసీనా, మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌లపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్‌పోల్‌ను అభ్యర్థించడానికి బంగ్లాదేశ్ ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేస్తున్నారని బంగ్లాదేశ్ దినపత్రిక 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' నివేదించింది.పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇదివరకే ఇంటర్‌పోల్‌కు అరెస్టు వారెంటుతో పాటు దరఖాస్తు సమర్పించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. గత సంవత్సరం జరిగిన రిజర్వేషన్ల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి వచ్చి ఢిల్లీలో గుర్తు తెలియని ప్రాంతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది.

## అక్రమాస్తుల కేసులో నేడు సీబీఐ కోర్టుకు జగన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 19)

వైకాపా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ అక్రమాస్తుల కేసులో హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టుకు గురువారం హాజరు కానున్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని జగన్ కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ఆయన ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని -మిగతా 2లో



## ఝాన్సీ లక్ష్మీబాయి అపార ధైర్యం, దేశభక్తి నేటి తరానికి ఆదర్శనీయం

### దీక్ష యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు సాయి సుబ్బారావు




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 19)**

ఝాన్సీ లక్ష్మీబాయి అపార ధైర్యం, దేశభక్తి నేటి తరానికి ఆదర్శనీయమని దీక్ష యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు సాయి సుబ్బారావు అన్నారు. మండలంలోని ఓబులక్కపల్లి పి ఎం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొదట లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి దీక్ష సంస్థ సభ్యులు హాజరై ఝాన్సీ లక్ష్మీబాయి గొప్పతనాన్ని పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా దీక్ష యూత్ సంస్థ ఫౌండర్ సుబ్బారావు మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి అపార ధైర్యం చిన్న వయసులో దేశం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. నేటి తరం ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా ఆత్మవిశ్వాసం ఏ రంగంలోనైనా ప్రతిభను నిరూపించగల శక్తి నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేటి సమాజంలో మహిళల పాత్ర ఎనలేనిదని ఆత్మస్థైర్యం దృఢత్వంతో సమయస్ఫూర్తిగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంజీవరావు, యశోదర, నారాయణ లావణ్య, లక్ష్మణ్ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వ్యాస రచన, దేశభక్తి గీతాల పోటీలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 19)**

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో 58వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం రోజున విద్యార్థులకు వ్యాసరచన, దేశభక్తి గీతాలు పైన పాటల పోటీలు నిర్వహించినారు.అలాగే ఈ వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు గురువారం జరిగే వారోత్సవాల ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేయడం జరుగుతుందని గ్రంథపాలకులు డి కోటేశ్వరరావు తెలియజేశారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)**

మాజీ ప్రధానమంత్రి, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ గారి 108వ జయంతి కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణ ద్వార ప్రతి పేదవాడికి బ్యాంకు సౌకర్యాలు, బ్యాంకులలో అన్ని కులాల వారికి ఉద్యోగ అవకాశాలు ఇందిరా గాంధీ కల్పించారు. అమెరికా లాంటి అగ్రదేశాల బెదిరింపులకు భయపడకుండా 1975 యుద్ధం ద్వారా పాకిస్తాను రెండు ముక్కలుగా విడగొట్టిన ఘనత ఇందిరా గాంధీ సొంతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వర రావు, షేక్ రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య, రాష్ట్ర కేకేసీ ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, జిల్లా పార్టీ కంట్రోల్ రూమ్ సభ్యులు కందుల కృష్ణ బాబు, జిల్లా పార్టీ కార్యదర్శి మీజూరి జాకబ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## పుట్టపర్తి పవిత్ర భూమి.. ఇక్కడ ఏదో మహత్తు ఉంది: ప్రధాని మోదీ

లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలి" అని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు... రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అయిన నిధులు

రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.3,200 కోట్లు జమ అయ్యాయి. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో పర్యటించిన సీఎం చంద్రబాబు, తొలుత 'మన గ్రోమోర్' ఎరువుల కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ స్థానిక రైతులతో కాసేపు ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ నుంచి నిధులను విడుదల చేశారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ అయినట్లు అధికారులు తెలిపారు.

ఇదే సమయంలో, ఈ పథకంలోని కేంద్ర ప్రభుత్వ వాటా అయిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులను ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూర్ నుంచి విడుదల చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి ఖర్చులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

## జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం: జనసేన

ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై నాయకులు దృష్టి సారించాలన్నారు. కార్యకర్తల సమీకరణ ద్వారా పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, వీర మహిళ చైర్మన్ కావ్య, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు ప్రేమతో సాయం చేయాలన్న బాబా మాటలే నాకు స్ఫూర్తి: నారా లోకేశ్

మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత, విలువలను పెంపొందించే అభ్యాస సంస్థలుగా ఇవి సేవలందిస్తున్నాయని చెప్పారు.సురక్షిత తాగునీటి ప్రాజెక్టులను పట్టణాలు, గ్రామాలు, మారుమూల గిరిజన ప్రాంతాలకు అనుసంధానించి ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తూ వాస్తవ ప్రగతిని సాధిస్తున్నాయని కొనియాడారు. నేటి యువత సాంకేతికత–కరుణ, ఆవిష్కరణ–సానుభూతి కలయికతో కూడిన లక్షణాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు. నేర్చుకునే విద్య, ఆరోగ్యం, తాగునీరు, నైపుణ్యం, గ్రామీణాభివృద్ధిలో వాస్తవ సవాళ్లను పరిష్కరించేలా ఉండాలని మంత్రి చెప్పారు. ప్రభుత్వ పాలనలో వివిధ విభాగాలు, వ్యాపారం, సైన్స్, స్టార్టప్ లకు నేడు నైతిక మేధస్సు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

**పిల్లలకు నైతిక విలువలు నేర్పాలి..**

"భగవాన్ చెప్పినట్లుగా పిల్లలకు చిన్నప్పటి నుంచే నైతిక విలువలు నేర్పడం నా ధ్యేయం. మనుషుల్లో ఆయన దేవుడిని చూశారు. ప్రేమతో ప్రపంచాన్ని గెలిచారు. సేవతో ప్రజలకు దేవుడయ్యారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాలి. కుల, మత, ప్రాంతీయ విభజనలు వద్దు. పేదలకు సాయం చేయాలి. సత్యం మాట్లాడండి. భగవాన్ శతజయంతి సందర్భంగా మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి ఇదే. భగవాన్ సత్యసాయి పేరుతో రూ.100 నాణేలు, పోస్టల్ స్టాంపులు విడుదల చేస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఏపీ ప్రజల తరపున, సత్యసాయి భక్తుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నా" అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## అక్రమాస్తుల కేసులో నేడు సీబీఐ కోర్టుకు జగన్

కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యేందుకు సిద్ధమయ్యారు. గత నెల ఆయన కోర్టు అనుమతితో ఐరోపా పర్యటనకు వెళ్లారు. ఆ పర్యటన ముగియగానే ప్రత్యక్షంగా హాజరవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. కానీ, ఆయన కోర్టుకు వెళ్లకుండా, వ్యక్తిగత హాజరుమినహాయింపు కోరారు. సీబీఐ అభ్యంతరం చెప్పడంతో ఇప్పుడు కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అక్రమాస్తుల కేసులో 2013 సెప్టెంబరు నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు.

## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం.. చెవిరెడ్డి ఆస్తుల జప్తునకు ఆదేశాలు

నేర చట్టాల సెక్షన్ల ప్రకారం జప్తునకు అనుమతించాలంది. సిట్ విజ్ఞప్తి మేరకు చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించింది. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.

## దళితుల ఇళ్ల పట్టాలు దాచుకున్న సర్పంచ్ రోడ్డున పడ్డ నిరుపేదలు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 19)**

వలేటివారిపాలెం మండలం కొండ సముద్ర గ్రామంలో గత వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన 86 కుటుంబాలకు జగనన్న ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరిగింది. అప్పటి నుంచి లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వకుండా ఆ గ్రామ సర్పంచ్ తన దగ్గర వారికి ఇచ్చిన జగనన్న కాలనీకి సంబంధించిన పట్టాలను వారికి ఇవ్వకుండా తన వద్దనే ఉంచుకొని అడిగినప్పుడల్లా నా దగ్గర ఉన్నాయి కదా మీకెందుకు అన్నట్టు బెదిరింపు ధోరణిలో మాట్లాడడంతో చేసేది ఏమీ లేక మాదిగలు మౌనంగా ఉండిపోయామని లబ్ధిదారులు వాపోయారు. సమస్య తెలుసుకున్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూచి సురేష్ బాబు కొండ సముద్రం లో ఎస్టీ మాదిగలకు కేటాయించిన జగనన్న కాలనీలను బుధవారం సందర్శించారు. అనంతరం సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు, సురేష్ బాబు మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లో ఎస్సీ మాదిగ 80 కుటుంబాలకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేసి వారికి అప్పటి ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, మరుసటి రోజు కొండ సముద్రం సర్పంచ్ పట్టాలపై ఎమ్మార్వో సంతకం చేంజ్ చేస్తామని చెప్పి లబ్ధిదారులకు చెప్పి అప్పటినుండి పట్టాలు సర్పంచ్ వద్ద పెట్టుకోవడం సరికాదని అన్నారు. లబ్ధిదారులు మా పట్టాలు మాకు ఇవ్వండి అడిగిన ప్రతి సందర్భంలో పట్టాలు మీకెందుకు మీరు ఇల్లు కట్టుకోండి అని బెదిరిస్తూ సర్పంచ్ కాలం నెట్టకొచ్చారని లబ్ధిదారులు చెబుతుంటే ఆశ్చర్యం వేస్తుందని ఆయన అన్నారు. పట్టాలు ఇవ్వకుండా గృహాలు లబ్ధిదారులు ఎలా నిర్మించుకుంటారని కనీసం అధికారులు కూడా ఆ దిశగా ఆలోచించకుండా ఎస్టీలే కదా అని వారిపై దౌర్జన్యానికి దిగటం సరికాదని ఆయన అన్నారు. జరుగుతున్న విషయం ఇప్పటికైనా అధికారులు పరిశీలించి లబ్ధిదారులకి సర్పంచ్ వద్ద నుండి పట్టాలు ఇప్పించి, వారికి ఇల్లు నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఆ దిశగా అధికారులు పనిచేయకపోతే సిపిఐ పోరాటం సాగిస్తుందని హెచ్చరించారు. ఇటీవల లేఔట్ లో వేసిన కరెంటు స్తంభాలకు కరెంటు వైర్లు విద్యుత్ శాఖ అధికారులు తీసుకెళ్లారని విచారణ లేకుండా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాలను తొలగించటం న్యాయం కాదని మండిపడ్డారు. లేఅవుట్లో ఇల్లు నిర్మించుకుంటే కరెంటు లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని లబ్ధిదారులకు న్యాయం జరిగేలా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.



## అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు శరవేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 19)**

అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆయాశాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో బుధవారం ఆయన సమీక్షించారు. అభివృద్ధిలో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ చెప్పారు. అలసత్వం ప్రదర్శించరాదన్నారు. వాడరేవు–చిలకలూరిపేట 167 ఏ జాతీయ రహదారి నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. చీరాల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తయితే రహదారి నిర్మాణం ముగుస్తుందని గుత్తేదారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇందు కొరకు సికింద్రాబాద్ లోని రైల్వే చీఫ్ ఇంజినీర్ తో ఫోన్లో మాట్లాడారు. బ్రిడ్జి త్వరగా నిర్మించాలన్నారు. గుంటూరు–నిజాంపట్నం జాతీయ రహదారి పనులు త్వరగా చేపట్టాలన్నారు. నిడుబ్రోలు నుంచి చందోలు వరకు రూ.8 కోట్లతో 4.6 కిలోమీటర్లు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారి త్వరగా పూర్తి చేయాలన్నారు. రేపల్లె–నిజాంపట్నం, చందోలు–నిజాంపట్నం రహదారి విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. గుంటూరు నుంచి బాపట్ల వరకు నాలుగు వరుసల రహదారి నిడుబ్రోలు మీదుగా బైపాస్ ఉండేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

స్వదేశీ దర్శన్ కింద సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సూర్యలంక నగరవనం వద్ద బోట్ ల పార్కింగ్ ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులను పరిశీలించాలన్నారు. పర్యాటకరంగంగా బాపట్లను అభివృద్ధి చేయడానికి అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జల వనరుల శాఖ కాల్వను రూ.11 కోట్లతో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పర్యాటకుల సంఖ్య మరింత పెరగడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిజాంపట్నం ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి కాకపోవడంపై ఆరా తీశారు. పనులు నిలిచి పోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ ఏడి గాలి దేవుడు, ఆర్ అండ్ బి డి అరుణకుమారి, జలవనరుల శాఖ డీఈలు, పర్యటక శాఖ డీఈలు, తదితరులు పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# త్వరలోనే మండలంలో సిబిజెడ్ ప్లాంట్ ఏర్పాటు

## ప్లాంట్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు

## ఏపీ మారిటైమ్‌బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, నవంబర్ 19)

త్వరలోనే మండలంలో సిబిజెడ్ ప్లాంట్ ఏర్పాటు కానుందని తద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు వెనుకబడిన ఈ మండలం అభివృద్ధి బాటలో నడవనుందని ఏపీ ఏపీ మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం రెండో విడత కార్యక్రమంలో భాగంగా బుధవారం మద్రిపూడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో 16 లక్షల కోట్ల రూపాయల మేర వివిధ పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. మన ప్రాంతానికి కూడా సీబీజడ్ ప్లాంట్ రాబోతున్నట్లు తెలిపారు. మారిటైమ్ బోర్డుకు సంబంధించి 1 లక్షా 67 వేల కోట్ల రూపాయలతో 23 కంపెనీలతో విశాఖపట్టణం సమ్మిట్‌లో ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. సుమారు ఒక లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నట్లు తెలిపారు. తద్వారా ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. ఈ రోజు రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీనీ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్స్ కింద సంవత్సరానికి సుమారు 34 వేల కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు అన్నదాత సుఖీభవ పథకం- పి ఎం కిసాన్ పథకం కింద రెండో విడత లో సుమారు 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో 3135 కోట్ల రూపాయలు జమ చేస్తుండగా, కొండపి నియోజక వర్గంలో 36808 మంది రైతుల ఖాతాల్లో 24.72 కోట్ల రూపాయలు జమచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో కొండపి నియోజకవర్గంలో సుమారు 100 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే మద్రిపూడి, టంగుటూరు రోడ్డు మరమ్మత్తులపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి గారితో మాట్లాడటం జరిగిందని, త్వరలో ఈ రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొండపి నియోజకవర్గం, ముఖ్యంగా ఈ మద్రిపూడి మండలం చాలా వెనుకబడిన ప్రాంతాలు, ఈ ప్రాంతంలో చిన్న కారు, సన్న కారు రైతులకు సంబంధించి రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, వీటి పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.



# రైతుల ఆదాయం పెంచాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం

## వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం



అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ పథకం ద్వారా సాగు చేసిన ప్రతి రైతుకు రూ.20 వేలు


గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం రైతులకు ఎక్కువగానే ఎరువులు పంపిణీ చేశాం

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం

జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 19)

రైతుల ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం బాపట్ల మండలం, ఈస్ట్ బాపట్ల రైతు సేవ కేంద్రం నందు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద రైతులకు రెండో విడత ఆర్థిక సహాయం పంపిణి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తో కలసి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రైతుల తలసరి ఆదాయం పెంచాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యంన్నారు. సాగు చేసిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా (తరువాయి 4లో...)




# రైతుల ఆదాయం రెట్టింపు, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, నవంబర్ 19)

రైతుల ఆదాయం రెట్టింపు, వారి సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం రెండో విడత కార్యక్రమంలో భాగంగా బుధవారం కొండపి నియోజకవర్గం, మద్రిపూడి మండల కేంద్రంలో నియోజక వర్గ పరిధిలోని 36,808 మంది రైతులకు సంబంధించిన 24.72 కోట్ల రూపాయల మెగా చెక్కు ను మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణలతో కలసి లబ్ధిదారులకు అందచేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సాగు భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు, అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలు, పిఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలు వెరసి సంవత్సరానికి 20 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ రైతులను ఆదుకోవడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం ఆగష్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో మొదటి విడత కింద కేంద్ర , రాష్ట్ర నిధులు కలిపి రాష్ట్రంలోని మొత్తం 46,85,838 రైతుల ఖాతాల్లో 3174.43 కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందన్నారు. ఈ రోజు రెండో విడత కింద 3135.01 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రెండు విడతలు కలిపి మొత్తం 6309 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో రెండో విడత 2.68 లక్షల మంది రైతులకు 180.36 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం రెండు విడతలు కలిపి జిల్లాలో సుమారు 361 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి వివరించారు. కొండపి నియోజకవర్గ పరిధిలో రెండో విడత 36808 మంది రైతుల




# 24 గంటల్లో వృద్ధురాలి సమస్య పరిష్కారం

## ఎస్పీ హర్షవర్ధన్ చొరవతో వృద్ధురాలికి భద్రత

## వృద్ధురాలు నివసించేందుకు ఇల్లు ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 19)

వృద్ధుల భద్రత కోసం ప్రత్యేక చొరవతో, ప్రజా ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరిస్తూ, వృద్ధురాలి సమస్యను తీర్చాలని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు 24 గంటల వ్యవధిలో పొదిలి సిఐ ఎం రాజేష్ కుమార్ వృద్ధురాలి సమస్య ను పరిష్కరించారు. వివరాల్లోకి వెళితే ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడానికి జిల్లా ఎస్పీ ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమం ద్వారా తక్షణమే పరిష్కరించడంలో తమ నిబద్ధతను చాటారు. బూదాల మాణిక్యం (మానెమ్మ) 80 సంవత్సరాలు. కొనకనమిట్ల మండలం నాగంపల్లి గ్రామానికి చెందిన ఈమె ప్రస్తుతం పొదిలి పట్టణంలోని నివాసం ఉంటుంది. ఈ నెల 17వ తేదీన పీజీఆర్ఎస్ ద్వారా జిల్లా ఎస్పీకి తన మనవడు కొట్టాడని, తన డబ్బులు తీసుకుని ఇవ్వడం లేదని తన సమస్యలను పరిష్కరించమని కన్నీటిపర్యంతమయ్యారు. 80 సంవత్సరాల వృద్ధురాలి ఫిర్యాదు జిల్లా ఎస్పీని కదిలించింది. జిల్లా ఎస్పీ ఈ సమస్యను ప్రత్యేక చొరవ తీసుకొని వృద్ధురాలికి తక్షణమే భద్రత కల్పించాలని, ఆర్థిక వివాదాన్ని పరిష్కరించాలని, కుటుంబ సభ్యుల పై చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ పొదిలి సీఐ ఎం రాజేష్ కుమార్‌కి పలు సూచనలు చేశారు. వృద్ధురాలి సమస్య పై వెంటనే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పొదిలి సీఐ ఎం రాజేష్ కుమార్ సిబ్బందితో కలిసి వెంటనే వృద్ధురాలి స్వగ్రామానికి వెళ్ళారు. ఫిర్యాదురాలి పై ఆమె మనవడు బూదాల మెస్సీ (మెషాక్) దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తెలుసుకుని, అతడిని గట్టిగా మందలించి, ఇలాంటి ప్రవర్తన పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మాణిక్యం వయసు ఎక్కువగా ఉన్నందున సీనియర్ సిటిజన్ రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడునని కౌన్సిలింగ్ నిర్వహించారు. మాణిక్యం పేరు మీద 4 ఎకరాలు భూమి ఉన్నందున, ఆమె బ్రతుకుదెరువు కోసం ఆమెకి నచ్చిన వారికి కౌలుకి ఇచ్చుకొనే అధికారం ఆమెకే ఉందని, ఈ విషయంలో ఆమె కొడుకు బూదాల శాంసన్, మనవడు బూదాల మెస్సీ అనవసరంగా జోక్యం చేసుకోవద్దని (తరువాయి 4లో...)






4

# రైతుల ఆదాయం పెంచాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం














ఇప్పటికే రెండు విడతల్లో రూ.14 వేల రూపాయలు అందజేయడం జరిగిందని,మిగిలిన రూ. 6 వేలు ను మూడో విడుదల చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లి ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. 90 శాతం రాయితీతో బిందు సేద్య పరికరాలను రైతులు అందించడం జరుగుతుందన్నారు. రాయితీ పై విత్తనాలు, ఎరువులు, యాంత్రికరణ పరికరాలను కూడా సకాలంలో రైతులకు అందజేస్తున్నామని తెలిపారు. రైతులు వ్యవసాయ పొలాల్లో సోలార్ ఏర్పాటు చేసుకుంటే రైతులకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో కంటే ఎక్కువగానే రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులు బ్యాంక్ ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరిగిందని తెలిపారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కేంద్ర ప్రభుత్వం సౌజన్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, రెండో విడతగా బుధవారం ప్రధానమంత్రి తమిళనాడులో కోయంబత్తూర్‌లో ఈ కార్యక్రమాన్ని మొదలు పెడితే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కడప జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ ఇద్దరు దేశాన్ని, రాష్ట్రాన్ని ఒక విజన్ తో ముందుకు తీసుకెళుతున్నటువంటి మహా వ్యక్తులు వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని మనం అందరు కూడా ఇక్కడ లైవ్ చూడబోతున్నాముని తెలిపారు. మన జిల్లాకు సంబంధించి 1,60,441 మంది రైతులకు రూ.107 కోట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క ఆర్థిక సహాయంతో పాటు వివిధ ప్రైమరీ సెక్టార్ వ్యవసాయం, ఉద్యాన, పట్టు, మత్స్య, ఆక్వా కల్చర్, పశుసంవర్ధక అలాగే ఇవన్నీ రంగాల్లో కూడా రైతు లేటెస్ట్ అగ్రిటెక్ నాచురల్ ఫామింగ్ ఫ్యూచర్ టెక్నాలజీస్ ని వాడుకొని తలసరి ఆదాయనే పెంచాలనే ఒక మంచి ఆలోచన తో రైతులు అభివృద్ధి చెందాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ రైతులకు మంచి చేయాలన్నదే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశని తెలిపారు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, ఈ ఒక మంచి పథకంతో రాష్టంలో అర్హులైన రైతుల కు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం రూ.13.500 ఇస్తే ఈ ప్రభుత్వము రైతులకు మంచి చేయాలన్న ఉద్దేశంతో రూ.20 వేలు పెట్టుబడికి సాయంకు అందజేస్తుంది తెలిపారు. వ్యవసాయం లో టెక్నాలజీని ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందాలన్నదే ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాల్వలు మరమ్మతులు చెప్పటిందని తెలిపారు. ఎరువులు,విత్తనాలను, వ్యవసాయ యాత్రికరణ పరికరాలు రాయితీ పై అందజేస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు వస్తుందని రైతులు అందరూ కూడా ప్రకృతి వ్యవసాయానికి అలవాటు చేసుకోవాలన్నారు. అంతకుముందు రైతు సేవ కేంద్రం నందు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను మరియు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం తో అధిక లాభాలు పొందిన రైతులు వారి అనుభవాలను సమావేశంలో వివరించారు. అనంతరం జిల్లాకు సంబంధించి 1,60,441 మందికి సంబంధించి రూ.107 కోట్ల మెగా చెక్కును మంత్రి,ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ రైతులకు అందజేశారు. అనంతరం రైతు సేవ కేంద్రం నందు వరి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి, ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజశేఖర్ బాబు, జయ ప్రకాష్, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణమ్మ, డియంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, ఆర్డీఓ పి గ్లోరియా, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో వృద్ధురాలి సమస్య పరిష్కారం

పొదిలి సీఐ హెచ్చరించారు. వృద్ధురాలైన మానెమ్మ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆమె స్వగ్రామమైన నాగంపల్లిలో ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల కింద ఇల్లు కల్పించే విషయం పై కొనకనమిట్ల మండల తహశీల్దార్‌తో పొదిలి సీఐ మాట్లాడారు. వృద్ధురాలు నివసించేందుకు ఒక ఇంటిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ విధంగా, కేవలం 24 గంటల్లోపే జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో వృద్ధురాలి కుటుంబ కలహాలు, ఆర్థిక వివాదం పరిష్కారమయ్యాయి. వృద్ధురాలి సమస్యను మానవతా దృక్పథంతో తక్షణమే పరిష్కరించిన జిల్లా ఎస్పీ, సీఐకి ఆమె, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఒక్కరోజులోనే వృద్ధురాలి సమస్యలను తీర్చేందుకు ముందుకు వచ్చిన జిల్లా ఎస్పీ మానవీయ ధోరణిని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వృద్ధులు, మహిళలు, చిన్నారుల పై ఎలాంటి అఘాయిత్యాలు జరిగినా చర్యలు తీసుకుంటామని, అలాగే శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# రైతుల ఆదాయం రెట్టింపు, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది









ఖాతాల్లో 24.72 కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందన్నారు. మొత్తం రెండు విడతలు కలిపి కొండపి నియోజక వర్గం పరిధిలో 49 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మర్రిపూడి మండల పరిధిలో 7920 మంది రైతులకు రెండో విడత 5.30 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలో రెండు విడతలు కలపి మొత్తం 10.28 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వివరించారు. ఒక్క మర్రిపూడిలో రెండో విడత 1057 మంది రైతులకు 74 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ మండలానికి రెండు డ్రోన్స్ వంతున సబ్సిడీ తో రైతులకు అందచేయడం జరుగుచున్నదన్నారు. రానున్న రోజుల్లో రైతులకు ఎన్ని డ్రోన్స్ అవసరమైతే అన్ని సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే సబ్సిడీ తో దాణా ఇవ్వడంతో పాటు గోకులం షెడ్స్ మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో వెనుకబడిన నియోజకవర్గం కొండపి నియోజకవర్గం కాగా, ఈ నియోజకవర్గంలో మర్రిపూడి మండలం వెనుకబడిన మండలం అని, ఈ మర్రిపూడి మండల అభివృద్ధి కి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా అండగా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. మన జిల్లాలో ప్రధానంగా కాలువలు, చెరువులు, వర్షం ఆధారిత వ్యవసాయం జరుగుతున్నట్లు తెలిపారు. సేద్యంలో టెక్నాలజీని వినియోగించుకోవాలని రైతులకు ఆయన పిలుపునిచ్చారు. పశ్చిమాసియా దేశాలు టెక్నాలజీని ఆధారంగా చేసుకుని వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ మార్కెట్లో మంచి ధర ఉన్న పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ఈ దిశగా టెక్నాలజీని ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. భూముల రకాన్ని బట్టి మారిన పరిస్థితులకు అనుగుణంగా రసాయనాల వినియోగము ఉండాలి తప్ప ఒకే ధోరణి సరికాదన్నారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దిశగానే రైతు సేవా కేంద్రాల పరిధిలో భూముల స్వభావము, వాటి సారాన్ని పరీక్షిస్తున్నట్లు చెప్పారు. స్థానిక పంటల ఉత్పత్తి, వాటికి అవసరమైన ఎరువుల సరఫరాతో పాటు పంటలకు తగిన మార్కెట్ సౌకర్యాన్ని కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. తాజాగా విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో 33 కంపెనీలు ప్రత్యేకంగా వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేలా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు వారి అభిప్రాయాలను కూడా తెలుసుకునేలా వారం రోజులు పాటు ' అన్నదాత – సుఖీభవ ' కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కొత్త పద్ధతుల్లో వ్యవసాయం చేసేలా రైతులకు అన్నివేళలా అధికారులు అండగా ఉంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న డబ్బులను వ్యవసాయ అవసరాలకే వినియోగించుకోవాలని సూచించారు. భౌగోళికంగా భిన్న పరిస్థితులు ఉన్న ప్రకాశం జిల్లాలో వ్యవసాయంతో పాటు అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫ్లోరైడ్ నీటి సమస్యను పరిష్కరించడంతో పాటు వెలుగొండ ప్రాజెక్టును కూడా త్వరగా అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. భూములు విస్తారంగా ఉండడము వలన పరిశ్రమలు స్థాపించేందుకు పలు కంపెనీలు కూడా వస్తున్నాయన్నారు. మర్రిపూడి మండలంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వీటిని సత్వరమే పరిష్కరించేలా ఈ మండలంపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టరుకు చెప్తానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, కనిగిరి ఆర్‌డిఓ కేశవర్ధన్ రెడ్డి, కొండపి నియోజకవర్గ ప్రత్యేక అధికారి కళావతి, ఎంపిపి వాకా వెంకటరెడ్డి, నియోజకవర్గ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరదనీటి కాలువ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## రూ.78.50 లక్షల పనులకు శంకుస్థాపన

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 19)**

కందుకూరు పట్టణం 7 వ వార్డు పరిధిలో శివసాయి పబ్లిక్ స్కూల్ నుంచి వాసవి నగర్ కల్వర్టు వరకు 78.5 లక్షలతో కొత్తగా నిర్మించబోతున్న వరదనీటి కాలువ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ కే అనూష, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు సహా పలువురు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కందుకూరు వచ్చినప్పుడు ఇక్కడ సమస్యలను వివరించగా, పట్టణ అభివృద్ధి కోసం 50 కోట్ల రూపాయలు ప్రకటించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిన్నర సంవత్సరంలో 20 కోట్ల రూపాయల విలువైన పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. ప్రస్తుతం పట్టణంలో రోడ్ల వెడల్పు కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో, ట్రాఫిక్ సమస్య నివారణకు తోపుడు బండ్ల వ్యాపారులు సహకరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ప్రధాన రోడ్ల వెంబడి ఖాళీగా ఉన్న స్థలాల్లో తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారాలు చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. చిన్న చిన్న వ్యాపారాలన్నీ ఒకే చోట ఉండేలా నెల్లూరు పట్టణంలో ప్రత్యేకంగా స్మార్ట్ బజార్ ఏర్పాటుచేసిన విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రస్తావించారు. తన సూచనలతో కందుకూరు మున్సిపల్ కమిషనర్ అనూష గారు నెల్లూరు వెళ్లి స్మార్ట్ బజార్‌ను పరిశీలించి వచ్చారని చెప్పారు. అలాంటి స్మార్ట్ బజార్ ను త్వరలో కందుకూరులో ఏర్పాటు చేసే ఆలోచన ఉందన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలు అమలు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కష్టపడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం అక్కడ అదే ప్రాంతంలో రోడ్డుకు దక్షిణం వైపు 74 లక్షలతో నిర్మిస్తున్న వరదనీటి కాలువ పనులను ఎమ్మెల్యే పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ లేకుండా పనులు చేయించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ గణపతి, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర విద్యాశాఖ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, చల్లా నాగేశ్వరరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, చదలవాడ కొండయ్య,మహర్షి శీను, గడ్డం మాలకొండయ్య, షేక్ మున్నా, షేక్ సలాం, షేక్ రూబీ, సయ్యద్ గౌస్ బాషా, జియావుద్దీన్, షేక్ ఫిరోజ్, ముచ్చు శ్రీను, మోదడుగు వెంకటేశ్వర్లు, మురారిశెట్టి సుధీర్, కొత్తూరు వెంకట సుధాకర్, తల్లపనేని రవీంద్ర, కాంట్రాక్టర్ వడ్డేవల్లి వెంకటరావు మరియు అన్ని వార్డు అధ్యక్షులు కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో చాగల్లు గ్రామంలో కోటి సంతకాల సేకరణ





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 19)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సూచనల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉలవపాడు మండలంలోని చాగల్లు గ్రామ పంచాయతీ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నన్నం పోతురాజు చాగల్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి లేళ్లపల్లి లతా చంద్రశేఖర్ లేళ్లపల్లి పిచ్చయ్య, జాజుల వెంకటేశ్వర్లు, మెండా కోటయ్య, కాకు గోపి, మందాడి సురేష్, తోకల మల్లికార్జున, చిరుతోటి వెంకటేశ్వర్లు, జాజుల శ్రీను, దన్యాసి మాల్యాద్రి, కొట్టె నాగరాజు, మెండా యానాది, లేళ్లపల్లి హరీష్, చిరుతోటి అశోక్, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ పురుషుల దినోత్సవం

## మంచి మనిషి సమాజానికి ఒక శక్తి




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 19)**

అంతర్జాతీయ పురుషుల దినోత్సవమును పురస్కరించుకొని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని పులి వెంకట రెడ్డి పార్క్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 19న జరుపుకునే అంతర్జాతీయ పురుషుల దినోత్సవం పురుషుల పాత్ర, వారి కృషి, కుటుంబం,సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తుచేసుకునే ఒక ముఖ్యమైన రోజు అని షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.మంచి మనిషి సమాజానికి ఒక శక్తి అని పురుషులు కుటుంబ బలమని సమాజ అభివృద్ధికి కీలక భాగస్వాములని తెలిపారు. వారి ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత, బాధ్యతలు, సవాళ్లపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ రోజున ముఖ్య ఉద్దేశమని అన్నారు. పురుషులు కుటుంబం, ఉద్యోగాలు,సామాజిక బాధ్యతలను సమతుల్యం చేస్తూ ఎదుర్కొనే ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, భావోద్వేగ ఇబ్బందులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు.లింగ సమానత్వాన్ని ప్రోత్సహించాలని అన్నారు.ఆత్మహత్యలను నివారించడంలోనూ మానసిక ఆరోగ్యానికి పెంపొందించడంలో పురుషులకు సమాజం తోడ్పడాలని కోరారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పురుషుల్లో ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలు ఎక్కువయ్యాయని దానిని తగ్గించి నిర్మూలించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.పురుషులకు గౌరవం ఇవ్వడమే కాకుండా వారు ఎదుర్కొనే సమస్యలకు మద్దతు పలకాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళా సాధికారతకు లైంగిక వేధింపుల నివారణకు మహిళా సంక్షేమం కొరకు మహిళా కమిషన్ ఏ విధంగా ఏర్పాటు చేశారో పురుషులకు కూడా ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,గుడ్ హెల్ప్ రమేష్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొండయ్య, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గోల్డెన్ అవర్‌లో కాపాడకలిగే నైపుణ్యం, వనరులు అందుబాటులో ఉంచుకోవాలి

## ఒంగోలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)**

బ్రెయిన్ స్ట్రోక్ తో ఆసుపత్రికి వచ్చిన పేషంటును గోల్డెన్ అవర్‌లో కాపాడకలిగే నైపుణ్యం, వనరులు, ఎక్విప్మెంట్ అందుబాటులో ఉంచుకోవాలని, సంబంధిత విభాగాల వైద్యులు సమన్వయంతో పని చేసి పేషంటును సాధారణ స్థితికి తీసుకు రావాలని, ఈ మేరకు సంబంధిత విభాగ వైద్యులు నైపుణ్యం పెంచుకోవాలని ఒంగోలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ వైద్యులకు పిలుపునిచ్చారు. న్యూరాలజి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బ్రెయిన్ స్ట్రోక్ అవేర్నెస్ పై జరిగిన ఒక రోజు సెమినార్‌ను ఆయన జీజీహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ మాణిక్యరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు, అందుకు కారణాలపై ప్రజల్లో విస్తృత అవగాహనా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపరెంటెండెంట్ డా మాణిక్య రావు మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ తో జాయిన్ ఐన సమయంలో అన్ని రకాల రిసోర్సెస్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, గంటలోపు అన్ని రకాల పరీక్షలు పూర్తి అయ్యి చికిత్స ఇచ్చేలా జాగర్తలు తీసుకోవాలని వైద్యులను కోరారు. ఈ సెమినార్‌ను న్యూరాలజి వైద్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా ఎస్ హరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నటరాజ సమన్వయం చేసారు. ఈ సెమినార్‌లో ఎపిడమాలజీ ఆఫ్ స్ట్రోక్ అనే అంశంపై ప్రసంగించారు. డాక్టర్ ఎస్ హరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ న్యూరాలజీ మాట్లాడుతూ దేశంలో స్ట్రోక్ పెరుగుతున్న స్థితిగతులు, ప్రమాద కారకాలు మరియు స్ట్రోక్ భారంపై వివరించారు. స్ట్రోక్‌ను ముందుగానే గుర్తించడం, జీవన శైలి మార్పులు, ప్రజల్లో అవగాహన పెంపు ద్వారా మరణాలను తగ్గించవచ్చని చెప్పారు. యాక్యూట్ బ్రెయిన్ స్ట్రోక్ మెడికల్ మేనేజ్‌మెంట్ పై డాక్టర్ నటరాజ పోలి బ్రెయిన్ స్ట్రోక్ అత్యవసర చికిత్సలపై ప్రామాణిక వైద్య విధానాలు వివరించారు. థ్రాంబోలిసిస్, రక్త సన్నబాటు మందులు, రక్తపోటు నియంత్రణ, అనుబంధ సమస్యల నివారణ వంటి కీలక అంశాలను వివరించారు. ముఖ్యంగా "గోల్డెన్ అవర్" ప్రాధాన్యాన్ని ప్రత్యేకంగా చెప్పారు. బ్రెయిన్ స్ట్రోక్‌లో న్యూరోఇమేజింగ్ పాత్ర పై డా. లక్ష్మీ నరసింహ స్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ రేడియాలజీ, సీటీస్కాన్, ఎంఆర్ఐ మరియు ఇతర అధునాతన ఇమేజింగ్ పద్ధతులు స్ట్రోక్‌ను ఖచ్చితంగా గుర్తించడంలో ఎంత ముఖ్యమో వివరించారు. సమయానికి చేసే ఇమేజింగ్ ద్వారా ఇస్కీమిక్ స్ట్రోక్, హీమరేజిక్ స్ట్రోక్‌ని వర్గీకరించి సరైన చికిత్స నిర్ణయించవచ్చని తెలిపారు. బ్రెయిన్ స్ట్రోక్‌లో శస్త్రచికిత్స పద్దతులపై డా. శరత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ న్యూరోసర్జరీ, శస్త్రచికిత్స అవసరం అయ్యే పరిస్థితులను వివరించారు. డీకంప్రెసివ్ క్రేనియెక్టమీ, క్లోట్ ఎవాక్యువేషన్, ఎండోవాస్క్యులర్ పద్ధతులు వంటి ప్రాణరక్షక శస్త్రచికిత్సలపై శాస్త్రీయ వివరణ ఇచ్చారు. అత్యవసర సమయాల్లో విభాగాల మధ్య సమన్వయం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరెంటెండెంట్ డా ప్రభాకర్, డా తిరుపతి రెడ్డి, రేడియాలజీ ప్రొఫెసర్ నరసింహ చారీ, జనరల్ మెడిసిన్ డాక్టర్ పద్మలతా, తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండో విడత పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు విడుదల



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 19)**

మండలంలో రెండో విడత కు సంబంధించి పి ఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నగదు బుధవారం నేరుగా రైతులు ఖాతాలోనికి జమ చేశారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న ప్రత్యక్ష ప్రసారం రైతులు రైతు సేవా కేంద్రంలో వీక్షించారు. మండలంలో పీఎం కిసాన్ కి సంబంధించి 6499 మంది రైతులకు ఒక్కొక్కరికి 2000 చొప్పున రూ 1.2998 కోట్లు మరియు అన్నదాత సుఖీభవ రెండో విడతకు సంబంధించి రైతులకు 7645 ఒక్కొక్కరికి రూ 5000 చొప్పున మొత్తం 3.82 కోట్లు నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి వి రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల విడుదల



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 19)**

పెట్టుబడి సహాయం కింద రైతులకు అందించే అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండవ విడుత నిధులను మండలంలోని 6542 మంది రైతులకు ఒక్కొక్కరికి 7 వేలు చొప్పున 4 కోట్ల 44 లక్షల రూపాయలను వారి బ్యాంక్ ఖాతాలలో ప్రభుత్వం బుధవారం విడుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వనమా రవికుమార్ తెలిపారు. ఈ పథకానికి 31.07.2025 తేదీ లోపు అర్హత పొందిన రైతులకు రెండవ దఫా నిధులను ప్రస్తుతం మంజూరు చేయడం జరిగిందని, 31.07.2025 తేదీ తర్వాత అర్హత పొందిన రైతులకు మూడవ విడతలో నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ నగదు విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని అన్ని రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శించి రైతులకు తెలియజేశామన్నారు. అర్హత కలిగి, పథకం యొక్క లబ్ధి పొందని రైతులు వారి సమస్యల పరిష్కారణకు గ్రామ వ్యవసాయ సహాయకులను లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సందర్శించవచ్చని తెలిపారు.

# ఒంగోలు రైల్ హెడ్‌లో పీపీఎల్ సంస్థ అమ్మోనియం సల్ఫేట్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

పారాదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్ సంస్థ వారి ప్రముఖ ఉత్పత్తి అమ్మోనియం సల్ఫేట్‌ను ఆంధ్రప్రదేశ్ రైతులకు వేగంగా, సులభంగా అందించేందుకు ఒంగోలు రైల్‌హెడ్‌లో నేడు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా రైల్వే వాగన్ల ద్వారా భారీగా వచ్చిన అమ్మోనియం సల్ఫేట్ నిల్వలను అధికారికంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూరైతులకు సమర్థవంతమైన, నాణ్యమైన పోషక ఎరువులు అందించడం పీపీఎల్ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. పంటల పెరుగుదల, పచ్చదనం, దిగుబడుల పెంపుకు కీలకమైన నత్రజని, గంధకం సమృద్ధిగా లభించే అమ్మోనియం సల్ఫేట్ రైతులకు అత్యంత ప్రయోజనకరమని వివరించారు. రైతులకు ఎరువుల సకాల సరఫరా కోసం పారాదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్ నిరంతరం కృషి చేస్తోందని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైల్ రేకుల ద్వారా లాజిస్టిక్స్‌ను మరింత బలోపేతం చేసినట్లు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పారాదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్ తరఫున పీఎంవో ఎస్ఎండీ రఫీ, మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సుభాష్, ఎస్ఎస్‌డీవో వినయ్, మార్కెటింగ్ ఆఫీసర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

అదేవిధంగా స్థానిక హెూల్‌సేల్ డీలర్లు దేసు వీరయ్య, సీనారెడ్డి, యక్కల భాస్కర్‌రావు, తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతుల పక్షపాతి చంద్రబాబు నాయుడు పండుగ వాతావరణాన్ని తలపించిన అన్నదాత సుఖీభవ

## ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని అమలు చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం
## మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 19)

రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తర్లుపాడు గ్రామ సచివాలయం వద్ద రెండో విడత "అన్నదాత సుఖీభవ –పీఎం కిసాన్" పథకం ద్వారా రూ.7,000 లు రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. మొదటిగా బిగ్ స్క్రీన్ పై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాలను అధ్యంతం వీక్షించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో రూ.5,000లు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా, రూ.2 వేలు కేంద్ర ప్రభుత్వ వాటాగా వెరసి మొత్తంగా రూ.7 వేలు బుధవారం రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. మన మార్కాపురం నియోజకవర్గంలో 23,965 మంది రైతులకు రూ.32.07 కోట్ల రూపాయలు రెండో విడత అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకంలో భాగంగా రైతులకు జమ అయిందని తెలియజేశారు. మొదటి విడత అన్నదాత సుఖీభవ నిధులు ఆగస్టులోనే రైతులు ఖాతాల్లో జమ చేయడం ఇదే మొత్తంలో జమ చేయడం జరిగిందని అన్నారు. వైసిపి నాయకులు మెడికల్ కాలేజీల ప్రైవేటికరణ అంటూ కోటి సంతకాలు అంటూ రోడ్డున పడి ప్రజలను మభ్యపెడుతున్నారని ఎద్దేవ చేశారు. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో మార్కాపురం జిల్లా ఇవ్వనందుకు వైసీపీ నాయకులు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా లేక అప్పటి వైసీపీ ప్రభుత్వంలో పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభం చేస్తున్నందుకు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా లేక మార్కాపురం నియోజకవర్గంలో గ్రీన్ ఫీల్డ్ హైవే దాదాపు 50 కిలోమీటర్లు ఉండాల్సిందని, కానీ గత వైసిపి నాయకులు స్వార్థంతో వారి స్వలాభం కోసం దానిని మూడు కిలోమీటర్లకు మాత్రమే నియోజకవర్గానికి పరిమితం చేశారన్నారు. ఒక ఎకరం పొలం గ్రీన్ ఫీల్డ్ హైవే ఉండి ఉంటే రూ.50 లక్షలకు పైగా ధర పలికేదని, కానీ దానిని దూరం చేశారని, దాదాపు వేలాది మంది రైతులు పొట్ట కొట్టినందుకు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా అనేది ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. మొన్న సంభవించిన మొంథా తుఫాన్ ప్రభావంతో ఈ ప్రాంతంలో అనేక పంటలు దెబ్బతిన్నాయని, కనీసం వైసిపి నాయకులు తుఫాన్ అనంతరం వారిని పలకరించిన పాపాన పోలేదన్నారు. తాను, అధికారులు ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా రేయింబవళ్ళు శ్రమించామన్నారు. తుఫాన్‌కు దెబ్బతిన్న 8,500 ఎకరాలకు త్వరలోనే రైతులకు నష్టపరిహారం చెల్లించబోతున్నామని స్పష్టం చేశారు. అనంతరం రెండు పంట డ్రోన్ పిచికారి యంత్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి అధికారులు, మండల నాయకులు ఉడుముల చిన్నపరెడ్డి, కంచర్ల కాశయ్య, పి గోపినాథ్ చౌదరి, నంబుల లక్ష్మయ్య, మాజీ జడ్పిటిసి రావి భాషాపతిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు టి వెలుగొండా రెడ్డి, కొలగట్ల కాశీశ్వరరెడ్డి, కాలంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, జి సుబ్బయ్య, చిన్న కాశిరెడ్డి, వి వెంకటరెడ్డి, టిడిపి కార్యకర్తలు, రైతు సోదరులు, అధిక సంఖ్యలో పాల్గన్నారు.






# ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలల్లో అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 19)

ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలల్లో అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వైద్య విధాన పరిషత్ ఆధీనంలోని ప్రాంతీయ వైద్యశాలలో అభివృద్ధి పనులపై బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. మెరుగైన వసతులు, సదుపాయాలకొరకు రూ.23.75 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. స్కానింగ్ సెంటర్లు, క్రిటికల్ కేర్ యూనిట్లు ఏర్పాటు పనులలో ప్రతివారం పురోగతి కనిపించాలన్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులు జిల్లాకు రావడంతో ప్రధానంగా చీరాల, బాపట్ల ప్రాంతీయ వైద్యశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఏపీఎంఐడిసి ఇంజినీరింగ్ అధికారులు ప్రతివారం కలెక్టరేట్ కు నివేదిక పంపాలన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ ను 2026 మే నెల నాటికి పూర్తి చేయాలన్నారు. ఆర్టిజం సెంటర్, భవిత సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అవసరత ఉన్న చిన్నారుల భవిష్యత్తు కొరకు ఆర్టిజం కేంద్రాలు ఏంతగానో ఉపకరిస్తాయన్నారు. చీరాల ఈపురుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడానికి అధికారిక అనుమతులు వచ్చాయన్నారు. బాపట్ల పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో రూ.27.5 లక్షలతో ఆర్టిజం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఇదే ప్రాంతంలో భవిత కేంద్ర ఏర్పాటుకు అనుకూలమైన భవనం, పరిస్థితులు ఉన్నాయని వివరించారు. అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వైద్య విధాన్ పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి, ఏపీఎం ఐడిసి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# నెలవారి వీవోల సమీక్ష సమావేశం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 19)

మార్కాపురం ఎస్సీ, బీసీ కాలనీలోని వెలుగు కార్యాలయం డ్వాక్రా బజార్‌లో గౌరవ ప్రాజెక్టు డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు నెలవారి వివోఎల సమీక్ష సమావేశం బుధవారం ఏపీఎం డి పిచ్చయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి స్త్రీనిధి డిజిఎం అల్లు ఉమామహేశ్వరరావు హాజరై మండలంలో ఉన్న స్త్రీ నిధి రికవరీ 100% కంప్లీట్ చేయాలని, అదే విధంగా మహిళా సంఘ సభ్యులకు స్త్రీనిధి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది. స్త్రీ నిధి ఏజీఎం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ అన్ని గ్రామ సంఘాలలో స్త్రీ నిధి రుణాలు సంఘ సభ్యులందరికీ అందే విధంగా అవగాహన కల్పించి వారి ఆర్థిక అవసరాలు తీర్చుకొనుటకు జీవనోపాదులు చేపట్టుకొనుటకు స్త్రీ నిధి నుండి ఆర్థిక రుణ సహాయాన్ని 11 శాతం వడ్డీకి అందించడం జరుగుతుందని తెలిపారు. మార్కాపురం క్లస్టర్ ప్రత్యేక అధికారిగా నియమించబడిన డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ నాన్ ఫామ్ దర్శనం.దానం గారు మాట్లాడుతూ మండలంలో మెరుగైన జీవనోపాదులను ఏర్పాటు చేసుకొనుటకు పిఎంఈజీపి మరియు పీఎంఎఫ్ఎంఈ పథకాల ద్వారా గ్రూపు సభ్యులైన మహిళలకు 35% సబ్సిడీతో 2 లక్షల నుండి 20 లక్షల వరకు రుణాలు పొంది యూనిట్లను ఏర్పాటు చేసుకొని తోటి మహిళలకు జీవనోపాధిని కల్పించి ఆర్థిక అభివృద్ధిని సాధించుటకు ఈ స్కీములను ఉపయోగించుకోవాలని అన్ని గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఏపిఎం డి పిచ్చయ్య మాట్లాడుతూ ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్దేశించిన సంస్థాగత నిర్మాణం అంశాలపై బ్యాంకు లింకేజీ అంశాలపై హెచ్డి, ఫైనాన్స్ మొదలగు అన్ని అంశాల పైన అందరూ వివోఏ లను మరియు సిబ్బందిని రివ్యూ చేయడం జరిగింది. తక్కువ ప్రోగ్రేస్ ఉన్న వివోఏ లను పని విధానములో మార్పు రాకపోతే ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. చక్కగా పనిచేస్తున్న వివోఏ లను అభినందించారు.

ఈ కార్యక్రమంలో సీసీలు వి నాగయ్య, కె రామ గోపాలరెడ్డి, ఎస్ వెంకటేశ్వర్లు, డి మనోకుమారి, మండలంలోని వివోఏలు పాల్గొన్నారు.

# త్వరలో నెరవేరనున్న అగ్రహారం గేటు ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

నగరంలోని రైల్వే అగ్రహారం గేటు అవతల ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజల చిరకాల కోరిక తొందరలో నెరవేరబోతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డితో కలిసి రైల్వే అండర్ పాస్ కోసం రైల్వే మంత్రిత్వశాఖకు చేసిన విజ్ఞప్తి మేరకు శక్తి పథకం ద్వారా రూ.20.96 కోట్ల పైన ఎస్టిమేషన్‌తో టెండర్లు విజయవాడ రైల్వే డివిజన్ అధికారులు దాఖలా చేశారు. టెండర్లు పూర్తయిన వెంటనే ఇటు రైల్వే అధికారులు, అటు ఆర్ అండ్ బి, మునిసిపల్ అధికారులు సమన్వయంతో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కలిసి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులు ప్రారంభించారు. కొంతమేర పనులు జరిగాయి. పనులు త్వరిగతగతిన పూర్తి చేసేందుకు ఈ నెల 25వ తేదీ నుండి అగ్రహారం రైల్వే గేట్ మూసివేస్తున్నట్టు రైల్వే అధికారులు బోర్డు నెలకొల్పారు. దీంతో ఆ ప్రాంతంలోని పోతురాజుపాలెం, బాలాజీ నగర్, అగ్రహారం ప్రాంతానికి వెళ్లే ప్రజానీకానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఉదయాన్నే విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లేందుకు, ఆటో కార్మికులు పనులు చేసుకునే వారు బయటకు వెళ్లేందుకు, ఆ ప్రాంత ప్రజలందరూ కూడా నగరంలోకి రావాలంటే ఇబ్బందులు తప్పవు. అయితే అగ్రహారం రైల్వే గేట్ ఆ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ మూడు నెలల పాటు ఆ ప్రాంత ప్రజలకు కొన్ని ఇబ్బందులు ఏర్పడిన వారి చిరకాల వాంఛ నెరవేరుతుందని సంతోషంతో ఉన్నారు. రైల్వే అగ్రహారం గేటు అవతల ప్రాంతంలో ఏర్పడిన కాలనీలు ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో నగరంలోకి రావాలంటే ఆసుపత్రికి వెళ్లాలంటే రైల్వే గేటు దగ్గర గంటల తరబడి నిరీక్షణ తర్వాత నగరంలోకి రావాల్సిన పరిస్థితి గతంలో ఉండేది. ఇప్పుడు రైల్వే అండర్ పాస్ నిర్మాణం శరవేగంగా పనులు చేపట్టేందుకు రైల్వే అధికార యంత్రాంగంతో పాటు కాంట్రాక్టర్ పనులు వేగవంతం చేయటంతో రైల్వే గేటును మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మూడు నెలల పాటు గేటు మూసివేయడంతో ఆ ప్రాంత ప్రజలు నగరంలోకి రావడానికి ప్రస్తుత ఉన్న రైల్వే ప్రాంత రోడ్డును కొంత బాగు చేస్తే ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు తప్పుతాయని భావిస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఆ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ కూటమి ప్రభుత్వం అధికారులోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు చొరవతో రైల్వే అండర్ పాస్ నిర్మాణం పూర్తి కానుంది.











## రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం టీడీపీ నేతలు




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 19)

అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రెండో విడత కార్యక్రమం ప్రారంభం సందర్భంగా మణికేశ్వరం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని గ్రామ రైతులు, తెదేపా నేతలు వీక్షించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రెండో విడతలో కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు రైతులకు అందిస్తున్నాయని అద్దంకి నియోజకవర్గంలో లబ్ధిదారులు మొత్తం 40,228 మందికి గాను ఇరవై ఎనిమిది కోట్ల పదిహేను లక్షల తొంభై ఆరువేల రూపాయలు అందుకున్నారని, రైతు సేవా కేంద్రం పరిధిలో 347 మందికి దాదాపుగా 18లక్షల రూపాయలు ఖాతాలో జమ కావడం జరిగిందన్నారు.వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి రూ.13500 ఇస్తే, మా కూటమి ప్రభుత్వంలో రూ.20 వేలు ఇస్తున్నాం.వైసిపి ప్రభుత్వం మూడు వాయిదాల్లో రూ.13,500 ఇవ్వగా, కూటమి ప్రభుత్వం రెండు విడతల్లోనే రూ.14 వేలు ఇచ్చామని తెలిపారు,మరో రూ.6 వేలు మూడో విడతలో అందించబోతున్నాం. రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదలు, రైతులు, మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడా వలి, ఆదినారాయణ, బలరామిరెడ్డి, రవి, మాధ్యూస్, బాజీ, జక్రయ్య, సిద్దయ్య, జక్రయ్య, చాంద్ బాషా, మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాలల ఆత్మీయ సమావేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

అంబేద్కర్ భవనం నందు బుధవారం మాలల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జై భీమ్ నాగేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ మాలలు ఐక్యతతో అంబేద్కర్ ఆలోచన స్ఫూర్తితో పోరాడి రాజ్యాధికారం కైవసం చేసుకోవాలని అది ఒక్కటే జాతికి విముక్తి మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా మాజీ కేంద్రమంత్రి జె డి శీలం మాట్లాడుతూ మాలలు ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరు పరస్పర సహకారం చేసుకోవాలని పేర్కొన్నారు మరొక ముఖ్య అతిథి అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ మాట్లాడుతూ మాలలపై అనేక దాడులు సాంఘిక బహిష్కరణ హత్యలు హత్యాచారాలు జరుగుతున్నాయని వీటికి ప్రభుత్వాలే కారణమని సాంఘిక చైతన్య కావాలని కోరారు. ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ బాల బోయిన సుదర్శన్ మాట్లాడుతూ ఈ సమాజంలో మాలలు మహా మేధావులుగా, జ్ఞానులు, జ్ఞానమే సంపన్నమని దాని ద్వారా పొలిటిషన్ పవర్ చే జక్కించుకోవాలని ఐక్యతతో ఉండాలన్నారు. ఉప్పులేటి దేవి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాల జాతి క్రియాశీలక పాత్ర పోషిస్తుందని అన్ని పార్టీలు దగా చేస్తూ పాలం చేస్తున్నాయని వీటిని ఎదుర్కొని రాజ్యాధికారం పరమారిది అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కోటేశ్వరరావు, శ్రీపతి ప్రకాశం, అశోక్, కృపారావు, ఎన్ ఆంజనేయులు, లింగంగుంట రామలింగం, బిటిఏ, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. రాష్ట్ర, జిల్లా కార్యవర్గం తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హర్ష ప్రీతం వందన సమర్పణతో గౌరవించడం ద్వారా ముగించారు.









## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందనీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు ఆరోపించారు. ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో కూటమి ప్రభుత్వం పైన ఆయన పలు విమర్శలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారి తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు కల్తీ నెయ్యి వివాదాన్ని తెరపైకి తెచ్చారు అని విమర్శించారు. వైవీ సుబ్బారెడ్డికి కల్తీ నెయ్యి పేరుతో నోటీసులు ఇవ్వడాన్ని తప్పుపట్టారు. అధికార యంత్రం తప్పిదాలను నాయకులపై వేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. సుబ్బారెడ్డి టిటిడి చైర్మన్ గా ఉన్న హయాంలో తిరుమల నందు స్వర్ణయుగం నడిచిందని అన్నారు. అందులో భాగంగానే తిరుమల తిరుపతి నందు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వెంకటేశ్వరస్వామి ఆలయాలను నిర్మించారన్నారు. అటువంటి దైవ భక్తి ఉన్న వైవీ సుబ్బారెడ్డి పై కల్తీ నెయ్యి పేరుతో ఆరోపణలు చేయడం సమంజసం కాదని కూటమి శ్రేణులను హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శులు కెవి రమణరెడ్డి, వై వెంకటేశ్వరరావు, ఒంగోలు నగర అధ్యక్షులు కటారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల కోసం ముందస్తు గ్రామసభ

ప్రజల అభిప్రాయాలతో 2026-27 ప్రణాళికలు







(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 19)

మండలంలోని చాపలమడుగు గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ పనుల ప్రణాళిక కోసం బుధవారం ముందస్తు గ్రామసభ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రాబోయే సంవత్సరం చేపట్టబోయే పనులకు ప్రజలే దిక్సూచి అన్నట్టుగా ఉపాధిహామీ అధికారులు గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించి ప్రణాళికల రూపకల్పన ప్రారంభించారు. ఉపాధిహామీ సిబ్బంది గ్రామ పటాన్ని, గత సంవత్సరం పూర్తయిన పని దినాల పట్టికను ప్రజల ముందుంచి పారదర్శకతను ప్రదర్శించారు. అనంతరం చెరువుల పూడిక తీత కాల్వలు–వాగుల శుభ్రపరచడం,నీటి కుంటలు, చెక్ డ్యామ్ ల వంటి పనుల,బీడు భూములను,పంట భూములుగా మార్చే విధంగా పనులు చేపట్టాలని,గ్రామ అభివృద్ధి బలోపేతం వంటి పలు అంశాలపై గ్రామస్తుల సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిడిసిఎల్ఆర్సి కోర్స్ డైరెక్టర్ శాంసన్, ఎపిఓ పి. మోషే మాట్లాడుతూ ప్రజలే అభివృద్ధికి మార్గదర్శకులు. గ్రామ ప్రజలు కోరుకున్న పనులకే ప్రాధాన్యత ఇస్తాం. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులు మరింత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సాగుతాయి అని తెలిపారు. ఈ గ్రామసభకి హాజరైన గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించడంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సేవామూర్తులకు సన్మానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

58వ గ్రంథాలయ వారోత్సవాలు, జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం ఎన్నారై గ్లోబల్ ఫోరం మరియు ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో సాహితీ, సాంస్కృతిక రంగాలలో విశేష సేవలందిస్తున్న ఇద్దరు మహిళామూర్తులను ఘనంగా సన్మానించారు. సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ళ అరుణ మాట్లాడుతూ ఉక్కుమహిళగా పేరుపొందిన మన మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశ మహిళందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలికా తెలుగు లిపిని కాపాడుకుందాం అనే పేరుతో సూర్యకుమారి భాషను రేపటి తరానికి అందించడానికి స్వచ్ఛందంగా చేస్తున్న సేవలను కొనియాడారు. వేదికను అలంకరించిన ప్రముఖులు కళామిత్ర మండలి జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, సుజాత,మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ, న ర సం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి,డాక్టర్ సుధాకర్, ఇన్చార్జి డిప్యూటీ లైబ్రేరియన్ కాళహస్తి సంపూర్ణ తదితరులు ప్రసంగిస్తూ జాతికి ఇందిరాగాంధీ అందించిన సేవలను, అలాగే సన్మాన గ్రహీతలైన లలితా శ్రీనివాస్,మారేపల్లి సూర్యకూమారి తెలుగు భాషకు చేస్తున్న సేవలను ప్రశంసించారు. అనంతరం విశిష్ట సేవామూర్తులు మారేపల్లి సూర్యకూమారి, లలితా శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు.

## టెంకాయచెట్లపాలెంలో పేకాట శిబిరంపై దాడి ముగ్గురు వ్యక్తుల అరెస్టు

### రూ.68,350 నగదు స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 19)

మండల పరిధిలోని టెంకాయ చెట్ల పాలెం గ్రామంలో బుధవారం ఉదయం 6.00 గంటల సమయంలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను ఎస్ఐ కె అంకమ్మ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.68,350ల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## ప్రమాద భీమా అందజేసిన టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 19)

ఒంగోలు నగర పరిధిలోని ముక్తినూతలపాడు గ్రామానికి చెందిన మొలకపల్లి వెంకటేశ్వర్లు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. బుధవారం వెంకటేశ్వర్లు భార్య నారాయణమ్మకి టీడీపీ ప్రమాదం భీమా క్రింద రూ.5 లక్షల చెక్‌ను ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు బండారు మదన్, క్లస్టర్ ఇంచార్జి కామేపల్లి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు రామాంజినేయులు, యూనిట్ కన్వీనర్ రాయపాటి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత

### యూరియా కొరత రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ
### టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి
### తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చేలా వ్యవసాయం చేయండి
### నియోజకవర్గంలో 32 వేల మంది రైతులకు 21.46 కోట్లు విడుదల
### రైతులందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే
### రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు











(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 19)

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు సమీపంలోని సిటిఆర్ఐ కృషి విజ్ఞాన కేంద్రంలో పీఎం కిసాన్ యోజన, రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపన్యాసాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు, అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కొక్క రైతుకు రూ.5వేలు చొప్పున రైతు భరోసా నిధులు ఇస్తున్నారని తెలిపారు. పీఎం కిసాన్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు విడుదల చేసిందన్నారు. రెండో విడతగా మొత్తం రూ.7,000లను రైతులు ఖాతాలు నేరుగా జమ చేయడం పట్ల ప్రధానమంత్రి, ముఖ్యమంత్రికి నియోజకవర్గ రైతుల తరఫున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గంలో 32 వేల మంది రైతులకు రూ.21.46 కోట్ల రూపాయలు విడుదలయ్యాయని ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రైతులను, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. రైతు రథం పేరుతో మంజూరు చేసిన ట్రాక్టర్లు ఇప్పటికీ వైసీపీ నేతల ఇళ్ల వద్దనే ఉన్నాయని అన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయకుండా మోసం చేశారని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం, ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ పరికరాలపై జిఎస్టి తగ్గించిందని గుర్తుచేశారు. యూరియా కొరత లేకుండా, సకాలంలో రైతులకు అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎరువులు, పురుగుమందులు విచ్చలవిడిగా వాడొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందేలా పంటలు సాగు చేయాలన్నారు. పాతతరం పద్ధతుల్లో కాకుండా, టెక్నాలజీని అందిపుచ్చుకొని వ్యవసాయం చేస్తే రైతులకు లాభాలు వస్తాయని ఎమ్మెల్యే సూచించారు. శాస్త్రవేత్తలు చెబుతున్నట్లుగా కొత్త విత్తనాలు, సేంద్రియ ఎరువులను వాడాలని కోరారు. కార్యక్రమం అనంతరం, రైతులందరికీ ఎమ్మెల్యే భోజన సదుపాయాలు కల్పించడంతోపాటు వారి మధ్యలో కూర్చుని కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సిటిఆర్ఐ సైంటిస్టులు వరప్రసాద్, అనురాధ, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కె.వి శేషారెడ్డి, 5 మండలాల అగ్రికల్చర్ అధికారులు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం రాష్ట్ర విద్యాశాఖ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు బాబు, బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు మన్నేపల్లి వరప్రసాద్, నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులు, మండలాల పార్టీ రైతు అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు మరో వరం

### చంద్రబాబు రైతు పక్షపాతి
### రైతులకు నిధుల విడుదల సభలో
### వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 19)

అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు జమ చేసి కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి సాగుకు ఆర్థిక భరోసా కేంద ఏడాదికి రూ.20 వేలను ఇస్తుందని ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ అన్నారు. బుధవారం ఎర్రగొండపాలెం మండలం గురిజేపల్లి గ్రామంలో అధికారులు, టిడిపి నాయకులతో కలసి పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంచార్జ్ మాట్లాడుతూ రైతుకు రూ.7,000 అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఆ హామీ మేరకు ఎప్పుడు పథకాన్ని అమలుచేస్తున్నారు. మొత్తం మూడు విడతల్లో పీఎం కిసాన్‌తో కలిపి నగదు అందించనున్నారు. ఇప్పటికే ఆగస్టు 2న మొదటి విడత అందజేశారు. చివరి విడతలో కేంద్రంతో కలిపి రూ.6 వేలు డిపాజిట్ ఇస్తారు. అంటే రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు.. కలిపి రైతులకు రూ.20 వేలు అందనుంది. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా ఈ పథకాన్ని అమలుచేస్తోంది. సచివాలయాల వారీగా అర్హుల జాబితాను ప్రచురించింది. ఈకెవైసీ చేయించుకునేందుకు కూడా అవకాశం ఇచ్చింది. ఆధార్ కార్డులు, వెబ్‌ల్యాండ్‌లో తప్పిదాలు సరిచేసేందుకూ గడువు ఇచ్చింది. ఈ పథకాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పెద్దపీట వేసి పాలన కొనసాగిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల పక్షాన నిలబడి నాయకుడు ప్రజల కోసం సూపర్ సెక్స్ పథకాలను అమలు చేసి మాట నిలబెట్టుకున్న నాయకుడిగా చరిత్రలో నిలుస్తారని అన్నారు.

**మాట తప్పిన జగన్....**

వైసీపీ హయాంలో జగన్ మాట తప్పారు. తాను అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు సాగు ప్రోత్సాహం కింద రూ.15 వేలు అందిస్తానని 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక రూ.7,500 సాయానికే పరిమితం అయ్యారు. కేంద్రం అందించే రూ.6 వేలతో కలుపుకొని రూ.13,500 అందించారు. అదంతా తామే ఇస్తున్నట్టు పత్రికల్లో ప్రకటనలు కూడా ఇచ్చుకున్నారు. అప్పట్లో రైతుభరోసా పేరిట సాయం అందించిన జగన్ అప్పటివరకూ రైతులకు అందిస్తూ వచ్చిన చాలా రకాల రాయితీలను నిలిపివేశారు. యంత్ర పరికరాల జాడలేదు. రాయితీపై అందించే ఎరువులను తగ్గించేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాయితీ పథకాలను పునరుద్ధరిస్తూనే, అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయడం ద్వారా చంద్రబాబు రైతు పక్షపాతి అనిపించుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు మండల కన్వీనర్లు వెంగల్ రెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి, మాబు, వలరాజు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com